గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలి : కలెక్టర్

మద్దిరాల: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మద్దిరాల, జనవరి 28: గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలానికి రెండు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మంజూరయ్యాయని, వాటికి స్థల పరిశీలన చేయాలని తాసీల్దార్‌ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవల గురించి డాక్టర్ అమూల్యను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో స్టాక్ ఎంట్రీ నమోదు చేయని ఫార్మసిస్ట్ యాదగిరిపై చర్యలకు ఆదేశించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి నాగయ్య, తాసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, మండల వ్యవసాయాధికారి అనీసారూహి, ఏఈ కల్యాణ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరుతూ బీజేపీ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు వడ్డాణం కిరణ్, వంగూరి రమేశ్, గంగాధర్, తులసీదాస్ పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ పథకాలు..

నూతనకల్: ప్రభుత్వ పథకాలు అర్హులకే అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. మహిళ సంఘాలు తీసుకున్న స్త్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించేలా వీఏఓలు పనిచేసేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం గుండ్ల శింగారం కేజీబీవీని తనిఖీ చేసి పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, ఎంపీడీఓ సునీత, మండల ప్రత్యేకాధికారి బాలు, ఎంఈఓ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిబంధనలను పాటించాలి'

సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, జనవరి 28: ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిబంధనలను పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ బి.రాంబాబు హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. పర్మిషన్ తీసుకున్న సమయంలో ఎన్ని పడకలకు పర్మిషన్ తీసుకున్నారో అనేది ఉండాలన్నారు. అర్హత కలిగిన సిబ్బంది మాత్రమే విధులు నిర్వహించాలని, వారి వివరాలను తెలపాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్ ఉన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్

వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడ రూరల్, జనవరి 28: గంజాయిని తరలిస్తున్న ముఠాను మోతె పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు మంగళవారం తన కార్యాలయంలో కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. కొందరు వ్యక్తులు గంజాయిని తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో మోతె మండలంలోని మామిళ్లగూడెం సింగరేణి టోల్‌ప్లాజా వద్ద మోతె ఎస్ఐ, సిబ్బంది కలిసి సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. స్కూటీపై ముగ్గురు అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా, నాలుగు ప్యాకెట్లలో 10 కిలోల గంజాయి లభ్యమైంది. దీంతో నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా ఏటపాక మండలం పురుషోత్తం పట్టణం గ్రామానికి చెందిన బురం సాయికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని అల్లూరి సీతారామరాజు కాలనీకి చెందిన గుండి మురళీకృష్ణ ఈ నెల 26న ఏపీలోని డొంకరాయి గ్రామానికి చెందిన బసంత్ అనే వ్యక్తి వద్ద 10 కిలోల గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు స్కూటీపై బయలుదేరారు. మార్గ మధ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజుపేట కాలనీకి చెందిన బానోత్ ఫణికుమార్‌ను తమతో పాటు స్కూటీపై తీసువెళ్తూ పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి 10 కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, స్కూటీ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. గతంలోనూ ఈ ముగ్గురు పలు కేసులలో ముద్దాయిలని తెలిపారు. సమావేశంలో పట్టణ సీఐ రాము, మోతె ఎస్ఐ యాగవేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి'


కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు

కోదాడ రూరల్, జనవరి 28: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు డిమాండ్ చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యూపీఎస్) నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తలపెట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తార్, వేణు, కుమార్, జానకిరామ్, శ్రీనివాసరావు, రవి, జానిమియా, బాలస్వామి, సరిత, పద్మ, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మహాధర్నాకు తరలిన రైతులు

మఠంపల్లి, జనవరి 28: నల్లగొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహాధర్నాకు మండలం నుంచి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ధర్నాకు వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కోలాహలం లక్ష్మీనరసింహరాజు, రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

మేళ్లచెర్వు: మండలం నుంచి మహాధర్నాకు తరలిన వారిలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలవెంకటరెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంభిరెడ్డి, ఇమ్రాన్, జాని, సుధాకర్, రైతులు ఉన్నారు.

పాలకవీడు: బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పసుపులేటి సైదులు, తాటికొండ వెంకటరెడ్డి, మంద నాగయ్య, సతీశ్, లక్ష్మారెడ్డి, రామారావు, అశోక్, భిక్షం తదితరులు మహాధర్నాకు వెళ్లారు.

నేరేడుచర్ల: మహాధర్నాకు తరలిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, నాయకులు మార్కండేయ, సుందరయ్య, పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, నాయకులు రాంసైదులు, మాశెట్టి శ్రీహరి, భాస్కర్, కీత రామారావు, శోభన్‌బాబు, హేమ్లానాయక్, నాగేశ్వర్, లింగయ్య, నగేశ్ తదితరులు మహాధర్నాలో పాల్గొన్నారు.

హుజూర్‌నగర్/హుజూర్‌నగర్ రూరల్: హుజూర్‌నగర్ నుంచి తరలి వెళ్లిన వారిలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్, నాయకులు అబ్దుల్ నబీ, కొండారెడ్డి, అంజిరెడ్డి, శంభిరెడ్డి, రాము, చంద్రమౌళి, మునీర్, నరసింహారావు, గురువారెడ్డి, బ్రహ్మరెడ్డి, అంజి, వీరయ్య, కోటేశ్వరరావు, పరశురామ్, భిక్షం, నాగరాజు తదితరులు ఉన్నారు.

మద్దిరాల: మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ఏ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు పాతూరి లింగారెడ్డి, రావుల వెంకన్న, వడ్డాణం మధుసూదన్, సూరారపు రాజు, బొబ్బిలి ఉప్పలయ్య, మల్లాల నర్సయ్య, బీఎస్ ముదిరాజ్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

నూతనకల్: రైతు మహాధర్నాకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు చూడి లింగారెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి, కొచ్చెర్ల బాబు, నాయకులు బత్తుల సాయిలు, బత్తుల విద్యాసాగర్, గాడ్దుల లింగరాజు, ఉప్పుల వీరుయాదవ్, బత్తుల విజయ్‌కుమార్, మూరగుండ్ల సైదులు, మొగుళ్ల వెంకన్న, యాదగిరి తదితరులు వెళ్లారు.

అర్వపల్లి: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, నాయకులు పొట్టేపాక సైదులు, బొడ్డు రామలింగయ్య, ఓర్సు వెంకన్న, అనిరెడ్డి శేఖర్‌రెడ్డి, తాడూరి రామకోటి, దుబ్బాక ఎల్లంరాజు, గోసుల విజయ్, గడ్డం వెంకన్న, అరిగె వెంకన్న, లింగంపల్లి రవీందర్, సంపతి కిరణ్, ఉపేందర్, వెంకన్న, మధు, నాగరాజు, బైరబోయిన పెద్దయ్య, తిరుమల్, సైదులు, శైలేందర్, లింగరాజు, మేకల సంతు, సురేశ్, అశోక్, బింగి సాయి, భరత్ తదితరులు ధర్నాలోపాల్గొన్నారు.

తుంగతుర్తి: ధర్నాకు వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలుగౌడ్, గాజుల యాదగిరి, గోపాల్‌రెడ్డి, దొంగరి శ్రీనివాస్, బర్ల సోమన్న, గోపగాని శ్రీను, మల్లెపాక రాములు, మల్యాల రాములు, గునిగంటి యాదగిరి, అలీజార్, తడకమళ్ల రవికుమార్, మట్టిపల్లి వెంకట్, జటంగి రవి, ఆంగోతు నరేశ్ ఉన్నారు.

నాగారం: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, నాయకులు చంద్రమౌళి, బాలమల్లు, వెంకన్న, కిరణ్, మల్లేశ్, రాంరెడ్డి, నర్సింహారెడ్డి, ప్రశాంత్, సుధాకర్, యాదగిరి, చిరంజీవి, అరుణ్, నరేశ్, సురేశ్ తదితరులు ధర్నాకు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

ధర్నాలో ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


మహాధర్నాలో పాల్గొన్న రైతులు, సూర్యాపేట మండల బీఆర్ఎస్ నాయకులు

సభకు వెళ్తున్న గరిడేపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ నుంచి ధర్నాకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

కేటీఆర్, జగదీశ్‌రెడ్డి కటౌట్లతో అభిమానులు

నేరేడుచర్ల నాయకులు..

మద్దిరాల నుంచి..

పాలకవీడు నుంచి..

నూతనకల్ నుంచి..

అర్వపల్లి నుంచి రైతు మహాధర్నాకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నాగారం: రైతు మహాధర్నాకు తరలిన మండల బీఆర్ఎస్ నాయకులు

మేళ్లచెర్వు నుంచి రైతు మహాధర్నాకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి నుంచి వెళ్తున్న నాయకులు

తుంగతుర్తిలో నుంచి రైతు మహాధర్నాకు తరలివెళ్తున్న నాయకులు

రైతులకు సరిపడా యూరియా : జిల్లా వ్యవసాయాధికారి

గరిడేపల్లి, జనవరి 28: రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ మండలాల్లోని పీఏసీఎస్ కార్యాలయాల వద్ద సోమవారం యూరియా కోసం రైతులు క్యూలో చెప్పులు పెట్టడంపై మంగళవారం ఆయన స్పందించారు. పీఏసీఎస్ సిబ్బంది ఉదయం పంట రుణాల వసూళ్ల కోసం గ్రామాలకు వెళ్లి వస్తుండడం వలన యూరియా సరఫరాలో ఆలస్యం జరిగిందన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందొద్దని, పీఏసీఎస్ సిబ్బంది కార్యాలయాల్లో రైతులకు అందుబాటులో ఉంటారని అన్నారు. రైతులకు అదనంగా యూరియా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

మునగాల: వరి కంకులను పరిశీలిస్తున్న ఏడీఏ యల్లయ్య

మునగాల, జనవరి 28: మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన పలువురు రైతులు యాసంగి సీజన్‌లో జినెక్స్ కంపెనీకి చెందిన చిట్టి పొట్టి రకం విత్తనాలతో వరి సాగు చేయగా 45 రోజులకే వరి కంకులు వేయడంతో మంగళవారం ఏడీఏ యల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనాల నాణ్యత లేకపోవడం వలన కానీ, వాతావరణ పరిస్థితులతో కానీ ఇలా జరిగే అవకాశం ఉందని, శాస్త్రవేత్తలు పరిశీలించిన తర్వాత వారిచ్చే నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏడీఏ వెంట ఏఓ బుంగ రాజు, రైతులు ఉన్నారు.

నేరేడుచర్ల: చలి తీవ్రత కారణంగా వరి పంటలో తల్లి కర్రలు, పిల్ల కర్రలు అధికంగా మొలవడంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఏఓ జావేద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పెంచికల్‌దిన్నె గ్రామంలో పొలాలను పరిశీలించి మాట్లాడారు. సరైన పోషకాలను పిచికారీ చేయడం ద్వారా ఈ సమస్యను కొంతమేర అధిగమించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు అన్వేష్, నిర్మల, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సాన్వితకు ఆర్థిక సాయం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, జనవరి 28: నేరేడుచర్లకు చెందిన కందిబండ షబీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆమె కూతురు సాన్విత భవిష్యత్ అవసరాల కోసం స్థానిక వాసవీ, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా ఆ మొత్తాన్ని పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జిలా పీఆర్ఓ అరుణకుమారి, ఆరోగ్య శిబిరాల ఇన్‌ఛార్జి రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేకాటాడుతున్న ఏడుగురి అరెస్ట్

కోదాడ రూరల్, జనవరి 28: కోదాడలో పేకాటాడుతున్న ఏడుగురిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణ పరిధి శ్రీనివాస నగర్‌లోని బాదే లక్ష్మీనారాయణ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పట్టణ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.3,130 స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

నేడు జంతు సంరక్షణ ర్యాలీ

కోదాడ రూరల్, జనవరి 28: జంతు సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి రంగా థియేటర్ వరకు పశుసంవర్ధక శాఖ, మున్సిపాలిటీ, ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జంతు సంరక్షణ ర్యాలీని జంతు ప్రేమికులు, ఔత్సాహికులు విజయవంతం చేయాలని కోదాడ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ర్యాలీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు.

ట్యాంకర్ బోల్తా

● వ్యక్తికి గాయాలు

గరిడేపల్లి, జనవరి 28: మండలంలోని కీతవారిగూడెం శివారులో మంగళవారం ట్యాంకర్ బోల్తాపడి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. భద్రాద్రి జిల్లా పాల్వంచ నుంచి దక్కన్ సిమెంట్స్ పరిశ్రమకు ఫ్లై యాష్‌తో వస్తున్న ట్యాంకర్ కోదాడ -మిర్యాలగూడ ప్రధాన రహదారిపై కీతవారిగూడెం శివారులో స్టీరింగ్ పట్టేయడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదం లో అక్కడే మేకలు కాస్తున్న దండుగల రాము లుకు స్వల్ప గాయాలు కాగా ఒక మేక మృతి చెందింది. స్థానికుల సాయంతో క్షతగా త్రుడిని 108 అంబులెన్స్ వాహనం లో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

మోతె, జనవరి 28: మండలంలోని నరసింహాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పాల్వాయి విశ్వనాథం మంగళవారం మృతిచెందగా, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు తదితరులు విశ్వనాథం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో శీలం ఉమ, కొండ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ వాంకుడోత్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ మిడతనపల్లి జానమ్మ, పరుశురాములు, బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రామారావు, సత్యం, శ్రీరాములు, నరేశ్, వెంకటేశ్, కర్ణ ఉన్నారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

కోదాడ రూరల్, జనవరి 28: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను కోదాడ రూరల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని హిందుపల్లి నుంచి కోదాడ మండలం కూచిపూడి మీదుగా హుజూర్‌నగర్‌కు ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను కాపుగల్లు గ్రామ శివారులో పట్టుకొని సీజ్ చేసి, డ్రైవర్లు యనద్రపల్లి అనిల్, జక్కంపూడి నరేశ్, ఓనర్లపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.

కొబ్బరికాయల విక్రయానికి 30న వేలం

హుజూర్‌నగర్, జనవరి 28: హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తైబజార్, కొబ్బరికాయలు విక్రయించుకోవడానికి ఈ నెల 30న వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

'అర్హులందరికీ ఉపాధి హామీ'

చిలుకూరు, జనవరి 28: మండల కేంద్రంలో అర్హులందరికీ ఉపాధి హామీ పని కల్పిస్తామని ఇన్‌ఛార్జి ఎంపీడీవో జగదీశ్ అన్నారు. మంగళవారం చిలుకూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఓ నిర్మల, గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న ప్రైవేట్ మేట్‌ను తొలగించామని, జిల్లా అధికారుల అనుమతితో గ్రామసభలో ఆమోదం పొందిన నలుగురు మేట్లను నూతనంగా నియమించి గ్రామంలో అందరికీ పని కల్పిస్తామని అన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో అవినితి జరిగినట్టు వస్తున్న ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఉపాధి హామీ పనులను పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందరికీ 100 రోజుల పని కల్పిస్తామని, పని కావాల్సిన వారు నేరుగా ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదిస్తే పని కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఉత్తమ ఉద్యోగినికి సన్మానం

మహేశ్వరిని సన్మానిస్తున్న దృశ్యం

నాగారం, జనవరి 28: స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అనంతుల మహేశ్వరి ఉత్తమ సేవలందించినందుకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ఆమెను సన్మానించి అభినందించారు. చిప్పలపల్లి మల్సూర్, కడారి సోమయ్య, అంజయ్య, ఉపేందర్, సల్మాన్, చంద్రశేఖర్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.